# మహాకుంభమేళాకు వేళైంది..



**అఘోరాలు.. అద్భుతాలు. సాధువులు.. సాధనలు. పూజలు.. దానాలు. పుణ్యస్నానాలు.. తర్పణాలు.. త్రివేణి సంగమంలో సాక్షాత్కరించనున్న దృశ్యమిది. 12 ఏండ్ల తర్వాత వస్తున్న మహాక్రతువు. భారతీయత వైభవాన్ని చాటిచెప్పే సందర్భం. సనాతన ధర్మం గరిమకు అద్దంపట్టే అద్భుత వేదిక. జీవన వాహిని గంగ.. పావన తరంగిణి యమున.. అంతర్వాహిని సరస్వతి.. కలగలసిన క్షేత్రం ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాకు సిద్ధమైంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరగనున్న వేడుక ఓ అద్భుతం.**

**మహా కుంభమేళా (జనవరి 13- ఫిబ్రవరి 26)**






**భారతీయతను** అర్థం చేసుకోవాలంటే.. దేశమంతా తిరగాల్సిన పనిలేదు. ఊరూరూ చూడాల్సిన అవసరం లేదు. భారతదేశ ఆత్మ దర్శించుకోవడానికి అనువైన సందర్భం కుంభమేళా. మన సంస్కృతి– సంప్రదాయాలను తెలుసుకోవడానికి ఇంతకుమించిన సందర్భం మరొకటి దొరకదు. 12 ఏండ్ల తర్వాత జరుగుతున్న ఆధ్యాత్మిక తిరునాళ్లు ఇవి. అందుకే, ఈ జల జాతర సందర్భంగా దోవలన్నీ ప్రయాగ్‌రాజ్‌కు దారితీస్తున్నాయి. 45 రోజులపాటు జరిగే ఈ ఉత్సవానికి సుమారు 40 కోట్ల మంది హాజరవుతారని అంచనా!

**ఆధ్యాత్మిక చైతన్యం..**

కుంభమేళా అనగానే పుణ్యస్నానాలు చేసి, దానాలు ఇస్తే సరిపోతుందనే భావన ఉంటుంది చాలామందికి. పితృదేవతల రుణం తీర్చుకునే అరుదైన అవకాశం ఇది. అంతేకాదు, కిక్కిరిసిన నదీ తీరంలో అంతులేని ఆధ్యాత్మికత వికసిస్తుంది. ఎంత వెతికినా జాడ దొరకని నాగా సాధువులు లక్షలుగా ఇక్కడికి తరలివస్తారు. హిమాలయాల్లో, అడవుల్లో, గుహల్లో సమాజానికి దూరంగా ఉండే




